# మెదక్ సీఐ బదిలీ వెనుక మర్మమేమిటో?



## ఘనంగా వీడ్కోలు పలికిన సిబ్బంది

**మెదక్ ప్రతినిధి, జూన్ 10 (సిరి న్యూస్):** మెదక్ టౌన్ పరిధిలో సిఐ గా కొమ్మాల నాగరాజు బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి తన విధులను నిక్కచ్చిగా నిర్వహించేవాడని పేరు సంపాదించాడు. తప్పు చేసిన వారిని ఏమాత్రం కూడా వదిలిపెట్టకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకునే వారిని ఎలాంటి రాజకీయ, ప్రలోభాలకు లొంగకుండా నిందితులను కోర్టు ముందు నిలబెట్టేవారని ఆయనకు పేరు. ప్రతిరోజు విధి నిర్వహణ లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వ హించి రోజుకు 15 నుండి 20 వరకు కేసులు నమోదు చేసేవారు. పట్టుబడిన వారు ఏ శాఖకు చెందిన వారైనా, ప్రభుత్వ ఉద్యోగులైనా, ఎంతటి వారినైనా కోర్టు చాలన్ కట్టిన తరువాతే వాహనాలను పంపించేవారు. గతంలో జరిగిన ఒక పశువుల అక్రమ రవాణా కేసులో పట్టుబడిన పశువులను విడిచి పెట్టాలని పలు వురు ప్రముఖులతో ఒత్తిడి చేసినప్పటికీ ఆయన చట్ట ప్రకారం చర్యలు తీసుకొని పశువులను గోశాలకు పంపించడం జరిగింది. తన విధి నిర్వహణలోనిబద్ధత కలిగిన అధికారిగా విధులను నిర్వహిస్తూ ఎంతటి వారైనా చట్టానికి లోబడాలని, ఎలాంటి ఒత్తిడిలకు గురికాకుండా, ఎవరి మాట వినకుండా, తన పని తా ను చేసుకుని పోయేవాడు. 11 నెలలుగా మెదక్ టౌన్ సిఐగా విధులు నిర్వహించిన కొమ్మల నాగరాజు పని విధానం కొందరికి ఇబ్బందికరంగా మారడంతో త్వ రగా ఇక్కడి నుండి పంపించి వేస్తే పనైపోతుందని రాజకీయంగా పావులు కదిపారని పలువురు గుసగుసలాడుతున్నారు. ప్రస్తుతం ఐజిపి ఆఫీస్ కు అటాచ్ చేశా రు. ఇలావుండగా 11 నెలల వ్యవధిలోనే సీఐ బదిలీ కావడం వెనుక రాజకీయ కుట్ర ఉందనే ప్రచారం సాగుతోంది.

**ఘనంగా వీడ్కోలు..**
మెదక్ టౌన్ సిఐ నాగరాజు బదిలీ కావడంతో మంగళవారం పోలీసు కానిస్టేబుళ్లు, ఎస్ఐలు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. నిబద్ధతతో తన విధులను నిర్వహించిన సీఐని పలువురు కొనియాడారు.



# నాణ్యమైన విద్యానందించాలి

- హాస్టల్ విద్యార్థులతో పనులు చేయిస్తే కఠిన చర్యలు
- సీసీ కెమెరాలతో సంక్షేమ పాఠశాలల పర్యవేక్షణ
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ప్రతినిధి జూన్ 10 (సిరిన్యూస్) :** ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వివిధ సంక్షేమ హాస్టల్స్ , కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ మరింత మెరుగ్గా సమర్థవంతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు ఆయా పాఠశాలల, హాస్టల్స్ కు సంబందించిన అధికారులతో ఆయన మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో, సంక్షేమ హాస్టల్స్ మరింత మెరుగ్గా నిర్వహణ ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గత సంవత్సర అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈ సంవత్సరం ప్రభుత్వ విద్యాసంస్థల్లో సమర్థ నిర్వహణకు దిశా నిర్దేశం చేశారు. టీచింగ్ నాన్ టీచింగ్ ఉపాధ్యాయులు, కుక్ కమాటీలతో సమావేశాలు నిర్వహించి బుష్ క్లియరెన్స్ చేపట్టి మరుగుదొడ్ల పరిశుభ్రతతో పాటు లైట్స్ ఏర్పాటు చేసి విద్యార్థులతో ఇతర పనులు చేయించవద్దని హెచ్చరించారు. నాణ్యమైన గుణాత్మక విద్యతో పాటు మానసిక శారీరక, దృఢత్వానికి ఆసక్తికరమైన క్రీడలు మీద విద్యార్థినీ విద్యార్థులు మొగ్గు చూపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. హాస్టల్లో కూరగాయ నిల్వలు వంట సామాగ్రి భద్రపరిచి స్టోర్ రూమ్ పరిశుభ్రత చర్యలు చేపట్టాలన్నారు. కాలం చెల్లిన వంట సరుకులు వాడకుండా రుచి, శుచికరమైన ఆహారం మాత్రమే విద్యార్థులకు అందించాలని తద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలి ఉండడంతోపాటు చదువులతో ఆసక్తి కనబరుస్తారని తెలిపారు.పటిష్ట పర్యవేక్షణకు కలెక్టరేట్ కార్యాలయంలో సీసీ కెమెరాల ద్వారా మానిటరింగ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలను నిర్వహించేటప్పుడు సంబంధిత అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించి ఎటువంటి సంఘటనలు జరగడానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డి.ఇ.ఓ రాధా కిషన్ ,గిరిజన సంక్షేమ అధికారిని నీలిమ, ఎస్సీ సంక్షేమ అధికారిని శశికళ, బీసీ సంక్షేమ అధికారి జగదీష్, మైనారిటీ సంక్షేమ అధికారి జమ్లా నాయక్, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, ప్రభుత్వ సంస్థల ప్రిన్సిపల్స్, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, వార్డెన్స్ తదితరులు పాల్గొన్నారు.

# సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**సిద్దిపేట, సిరి న్యూస్ :** సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (a )నుండి (f ) మరియు 22 (2) (a) & (b), & 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 No IX ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 12-06-2025 ఉదయం 6:00 నుండి 27-06-2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించ కూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ గారు సూచించారు.



# ఉద్యానవన పంటలపై అవగాహన సదస్సు

**గుమ్మడిదల, జూన్ 10 (సిరి న్యూస్):** ఉద్యానవన పంటలపై రైతులకు బుధవారం అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ప టాన్ చెరు డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి అనూష రెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన గుమ్మడిదలలోని రైతు వేదిక వద్ద ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఉదయం 11 గంటలకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీ కొండలక్ష్మణ్ బాపు జీ తెలంగాణ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు ఉద్యానవన పంటల పై రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు సకాలంలో హాజరు కావాలని కోరారు.